ఆంధ్రభూమి

20-5-1962 ఆదివారం

వివిధ వ్యాసావళి

దొంగలూ! (న్నారు) జాగ్రత!

ప్రతిచోట తరచు దొందలున్నారు. జాగ్రత్త అనేబోర్డు వుంటూవుంటుంది. కాని దొంగలూ; జాగ్రత్త అనేబోరు కనిపించదు. ఒకసారి ఒక స్నేహితుడు దొడ్లోవున్న కాళీ పెట్టెల చూపించే వేలుగుర్తు బొమ్మవేసి యిలాచాళాడు

దొంగలకి మనవి:. అయ్యా యీ పెట్టెల్లోఏమీలేవు. అనవసరంగా వెదికి శ్రమపడకండి. తమఅమూల్యకాలాన్ని ఖర్చుపెట్టుకోకండి వృథాగానే నేనసేది సాంతం చదివి నవ్వుకుంటూ "మరితీరా దొంగలు అది చదవకుండా పోతే ఎలా అన్నాను అవునని వెంటనే ఆ స్నేహితుడు మొదట రాసిన గోడ చేసి చూపించే చేతి గుర్తువేసి "ఇదిచదివి మరీ కదలండి" అని నా తలకాయంత అక్షరాలు వ్రాసిపెట్టాడు ఆ విధంగానైనా దొంగలు జాగ్రత్త పడతారు గదా అని

"ఏమండీ, గుల్లో వుత్సవాలట మన వక్కింటి పిన్నిగారూ వాళ్ల కోడలూ వెళతారుట, నేనుగూడా" అనిరోజు మా శ్రీమతి అడిగేది. నేను ము భావంగా పూరుకోవటం జరుగుతూవచ్చింది కనీసం ఒక్కసారైనా వంపక పోవడం అంత మంచిది కాదనిపించింది నాకు: "సరే: వెళ్లు ఎన్నిగంటల్నుంచి ఎన్నిగంటల్దాకా "అబ్బే రాత్రి 9 గంటల్నుండీ ఓటిగంటో రెండో అవుతుందిట

మా శ్రీమతి నాకు విధులోపక్కేసి మామూలు టప్పగింతలన్నీ చేసి, "ఇలు జాగ్రత్తండోయి అసలే రోజులు మంచివి కాగాపు. కాస్తమేలుకొని వుండండి!" అంటూవెళ్లిపోయింది ప్రక్కవాళ్లు గూడా లేరు. నేను ఒంటరి పాణ్ణి. ఏదో హిందీ సినిమా లో అన్నట్లు "ఒంటరిగా వుండేవాడు సాధారణంగా" నైనాను. సంకానమై ఉంటాడు

చాలా సేపు దొంగల్ని గురించే ఆలోచించాను. అసలు ధనం అందరికిసమంగా పంచబడి వుంటే దొంగతంటూవుంటారా: అన్పించిది "దో ఆంఖేబారాహ్" లాంటి చిత్రాన్ని నిర్మించినశాంతారాం అందులో దొంగల్ని బుచ్చిగా దొంగతనం చేసినవాళ్లనే తీసుకొని వుండవల్సింది. అటువంటి వాళ్ళే పిచ్చి ఆలోచనల్నీ ఎందుకూ? చాలాసేపు మనస్సును భారీగా వుంచాలని ప్రయత్నించాను. ఎవరైనా దొంగలు వస్తారేమో నన్నభయం" నేను మేలుకున్నానని తెలిస్తే వాళ్లు వెళ్లి పోతారేమో! నని అనుమానం.

వాళ్లువస్తే నాకేంభయం? ఒకవిధంగా మనస్సు దిట్ట పర్చుకున్నాను వాళ్లువచ్చినప్పుడు స్టంటు ఫిక్చర్లోలాగా ఎగిరి తన్నే అంతశక్తి వస్తే ఎంతబావుణ్ణు! కాని ఆ వచ్చినవాళ్లు దొంగలని తెలియద్దూ. తెలిసిన తర్వాత కాళ్లుచేతులూ వణకటం ఆగవద్దూ; అప్పుడు గదా ఏమున్నా చేసేది.

మాయింట్లో ఏమున్నాయని దొంగలు వస్తారు.? ఉన్న చిల్లి గిన్నెలు తీసి కెళ్లినా అని మాటుకేస్తేగాని పనికి

దూపాటి సంపత్కుమారాచార్య

రావు. పోనీ బంగారం లాంటి విలువైన పదార్థంవుందా అంటే మా శ్రీమతికి నాకూ నేను మా శ్రీమతి విలువైన వాళ్ళం మళ్లీ ఏ ఒక్కరి నెత్తిన రూపాయినోటు పెట్టి అమ్మినా నయాపైస గూడా రాదు. ఈ గుమాస్తా వుద్యోగంలో మిగిలేదేముంది. జీతాలు పెంచమని ఆందోళన చేసే దానికన్న ధర లు తగ్గించమని ఆందోళన చేస్తే యిటు ప్రజలూ, వాళనుంచి ఎన్నుకోబడ్డ పెద్దమనుష్యులూ సహకరిస్తారుగా.

రాత్రి 12 అయింది. ఇది మంచి సమయం దొంగలికి ? ఇంతకీ వస్తారా రారా అన్న అనుమానం ఎక్కువైది. నేను కన్పించకుండా కప్పుకుంటే మాత్రం ఎం వచ్చేవాళ్ళు మాన్తారా?

హటాత్తుగా ముసుగు తొలగించి చూశాను. ఇద్దరు మనుష్యులు మా యింటిముందు కాళంరాక చాలా బాధపడ్తున్నాను. కాళంనెత్తి తీసుకెళ్ళియిస్తే వాళ్లు పారిపోతారేమో. మెల్లగా అదుర్తున్న గుండెల్లో వెనకాల వెళ్లి కాళం చెయ్యి. చూపిస్తూ మాట రాక నిలబడ్డాను.

నన్ను పసిగట్టి అందులో ఒకడు కత్తి తీశాడు. మరుక్షణంలో వాడు చేయబోయే పనిని ఊహిస్తూ ఒక నమస్కారం చేసి "నేనే మీ అపకారం చెయ్యను. ఈ యింటి యజమానిని నేనూ. మీకు అన్నీ చూపిస్తాను మీకు కావల్సినవి పుచ్చుకోవచ్చు. నావల్ల మీకేమన్నా అపకారం జరుగుతుందని తోస్తే మీరనుకున్న పని కానివ్వచ్చు. వణకుతూ అన్నాను

నామాటల మీద ఎందుకో దొంగలకి నామీద నమ్మకం గల్గింది. సరే ఆకాళం చెవి దిస్తేనా? అన్నాడొకడు కథనంగా "ఆ" అన్నాను. కాళం తీసి లోపలికి పోయాం "నగలవీ ఎక్కడన్నా వున్నాయా? అన్నాడు ఒక దొంగ లేదండి: నేను చేసేది గుమాస్తా ఉద్యోగం-కోరికలు ఊరుతున్నా-వాటి అలా తీరకుండా పైలు చేసేసి వున్న జీతంలో మిగలక లేవు వచ్చే జీతంలో అప్పు కూడా చేసే జాతి వాళ్లను గుమాస్తాలంటారండి అన్నాను "ఇంతకీ మీ పేరేమిటన్నారు?" అన్నాను. తర్వాత ఎంత తెలివి తక్కువ ప్రశ్న వేశాను. అనుకున్నాను "ఆగిన్నిలన్నీ యిటు తీసుకురా?" ఆజ్ఞాపించాడు పెద్ద దొంగ "యిదుగో యిది అన్నం పెడుకునేది. దీనికి నయాపైసంత చిల్లివుంటే కంకర్రాయి పగిలగొట్టి బెల్లం కలిపి కాళ్ళాలికంగా వుంచాం ఇదుగో యిది నిప్పుగిన్నె దీని అడుగున పడ్డ ఘాటయిప చిల్లి యీ యింట్లో దరిద్రంలాగా రోజూ రోజూ పెరిగి పోతోంది ఏం చేస్తాం. చెప్పండి" యిదుగోయిది మజ్జిగతపాలా దీని చిల్లిని ఒక గుడ్డముక్క ద్వారా కప్పివుచ్చి అప్పుడప్పుడూ ఇందులో పప్పులారు గూడా పోస్తుంటుంది మా ఆవిడ!

దొంగలు చాలా ఆశ్చర్యపడ్డారు. అరే! యింత పేదగా సంసారం చేస్తున్నారు వీళ్ళు అనే సానుభూతివాళ్ళ ముఖాల్లో కన్పించింది. లైటు వెలించమంటారా? అన్నాను నేనేమీ ప్రమాదించే మనిషిని కాదని వాళ్ళు నమ్మారు కాబట్టి వాళ్ళునన్న భ్యంతర పెట్టలేదు. కానీ వాళ్ళు కళ్ళుకప్పి అన్న గుడ్డతో మూగి వుంచటంవల్ల నేనేమీ గుర్తుపట్ట లేను.

"పోనీ యియ్యం అన్నావున్నాయా!" అన్నాడు చివరకు విసుగెత్తి. అలా దారికి వచ్చారు. యివాళ యిరవై యారీఖు వర్షితి నెల ఒకటోతారీఖున యివిచాలవూ అనుకొని యియ్యం తెచ్చుగోటం అదికాస్త పదిహేనో తారీఖు అయిపోవటం శేరు శేరు చొప్పున దుట్టు వర్కికల అప్పులు చేస్తూ పదిహేను రోజులు గడపటం అలవాటండి. అందుకనే ఓరుప్పిడి గారుల్ను ఆ సంచిలో వున్నాయి. మళ్ళా పాపం : మాఆవిడ రేపు ఎవరింట్లో ఐదులు తెస్తుందో ఏమో అన్నాను. పాపం దొంగలకి చిరాకూ విసుగూ సానుభూతి కలిగాయి "పోనీ డబ్బు!" అన్నాడు అందులో ఒకడు.

అదివుంటే యికతప్పలేమున్నాయండి ? ఎలాగో అలా వెళ్ళదీయచ్చు మారాంగాణి ఒక్క అయిదు రూపాయలు చూడడానికి వారం రోజులైంది, వాడింటికి పొద్దుటా సాయంత్రం తప్పకుండా వెళ్తున్నాను రేపొద్దున యిస్తానన్నాడు రేపురాత్రి మీరుకన్పిస్తే

పోనీ ఎక్కడి యిమ్మంటా రో చెప్పండి యిచ్చేస్తాను మీకెంత అవసరముందో పాపం !

దొంగలకి కావల్సినంత జాలిగల్గింది నామీద బయటకు నడిచారు. కాళం వేసేయ్" అన్నాడు వేశాను "రామాతో" అన్నాడు. వెళ్ళాను తప్పకుండామరి. సినిమాహాలు దగ్గర్లో వున్న ఒకేక కాఫీహోటలు వెళ్ళాం "ఏంగావాలి నీకు ?" అన్నాడు యీ పనవచన వర్షియోగాలు అలవాటైన గుమాస్తారాణి గాబట్టి సరిపోయింది

అభ్భే కాఫీదాలండి అన్నారు టేబులో చిల్లర సరిపోతుందో లేదోఅని! "మూడుప్లేట్ల మైసూరుపాకు" దొంగ లిచ్చే ఆర్డర్లుచూస్తే రూపాయి పైచిలుకయ్యేట్లుంది పోనీ ఆ హోటలు ప్రొప్రయిటరుతో చెప్పన్నా చూద్దాం; అనుకున్నాను కాఫీ త్రాగటం పూర్తియాక బిల్లు ఆలోచిస్తూ చేతిలోకి తీసుకున్నాను

నువ్వు యివ్వద్దులే మేం యిచ్చేస్తాం. ను వ్వీ సంగతె వరితో సూచెప్పకు. అప్పుడప్పుడూ. మేం వస్తుంటాం వీలుంటే పదన్న డబ్బు సహాయం చెస్తుంటాం. ఒద్దన్నారా నీ ప్రాణాలు నీవిగావు నీభార్యతోగూడా చెప్పు. మేం. నువ్వులేనప్పుడు వచ్చినా నిర్భయంగా ఉండమను మావల్ల ఆమే కేమీ ప్రమాదం రాదు! విన్నావా అన్నాడొక దొంగ.

యధాశక్తి సిగరెట్లు యిచ్చి వాళ్ళకు థేంక్సు చెప్పి యింటిముఖం పట్టాను. మా శ్రీమతి అప్పటికే యింటికివచ్చి నేనెక్కడికి బాయాపో తెలియక ప్రక్కయింటి సిన్నిగారితో నాతో ఆవిడ బడాయివంటి కష్టాలన్ని చెబుతోంది. సిన్నిగారు కన్నీళ్లు తుడుచుకుంటూ,

ఉంటాయమ్మ కష్టాలు ప్రతి సంసారంలోనూ! అంటుంది.

నేను కాళం తీసి జరిగిన సంగతంతా చెప్పాను. మా శ్రీమతితో దొంగల్లో మాశ్రీమతి

మొత్తం మీద దొంగలున్నారు జాగ్రత్త అనే దానికన్నా దొంగలూ యిలాంటి వాడుగూడా తగలచ్చు జాగ్రత్త ఉంటం సముచితమేమోగదా.

"పంక్రామ" చిత్రాన్ని ఫిల్ముతీయడానికి అనుసరించే పద్ధతిని వివరిస్తున్న ఫొటో మధ్యలో స్తంభంవలె కనిపించే దానిపై కెమెరాల నుంచి క్రింద నటీనటులు తమపాత్రలను పోషిస్తుంటే ఫిల్ముతీస్తారు.

ఆసియా దేశాలలో బోధనా సౌకర్యాల వ్యాప్తికి కృషి

ఆసియాలోని కమ్యూనిస్టేతర రాజ్యాలలో చదువుకునే వయస్సు వచ్చి, విద్యాబోధన సౌకర్యాలేమీ లేని పిల్లలు 9,00,00,000 ల నుంచి ఉన్నారు. 1959 నాటికి 28,00,00,000 మందికి ఉచిత (నిర్బంధ) విద్యాబోధన సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలని ఐక్యరాజ్య సమితి శాఖలూ విద్యా వైజ్ఞానిక సంఘం రూపొందించిన పథకం ఉద్దేశం. అంటే పా 2,000 ల కోట్ల ఖర్చుతో కొన్ని వేల కొత్త భవనాలను నిర్మించి, కొన్ని వేల మంది ఉపాధ్యాయులను సమకూర్చవలసి ఉంటుంది. ఈ కృషిలో బ్రిటన్ చేస్తున్న సహాయం సంగతి సందర్భాలను వివరించే వ్యాసం ఇది.

ఆయా దేశాలుకూడా అవిరళ కృషి చేస్తేనే ఈలక్ష్యం నెరవేరుతుంది. సమితి విద్యావైజ్ఞానిక సంఘం ద్వారా మాత్రమే కాక కొలంబో ప్రణాళిక రూపంలోనూ భారత దేశం, పాకిస్థాన్, శ్రీ లంక మలయా సమాఖ్యవంటి దేశాలకూడా కామన్ వెల్త్ సభ్యత్వం ఫలితంగానూ యీ కృషిలో సహాయం లభించుతున్నది అభివృద్ధి చెందిన దేశాల నుంచి.

పూర్వము ఉన్నత విద్యాశిక్షణ కోసం బ్రిటిష్ సామ్రాజ్య మంతటినుంచి విద్యార్థులు బ్రిటన్‌కువెళ్ళారు. స్వతంత్ర

రచన;

స్టాన్లీ మేయిస్

దేశాలసంఘమైన కామన్ వెల్త్ ద్వారా ఆ కార్యక్రమం ఇప్పుడు చాలా విస్తృతమైనది.

విశేషమైన తెలివితేటలుగల కామన్ వెల్త్ దేశాలు తాలూకు 1,000 మంది పట్టభద్రులకు ఫెలోషిప్‌లను కొత్తగా ఏర్పాటు చేయవలెనని 1959 లో ఆక్స్ ఫర్డ్‌లో జరిగిన కామన్ వెల్త్ మొదటి విద్యాసమావేశంలో ఒక పథకం రూపొందించినారు. వీటిలో ఎక్కువ విద్యా సముపార్జన ఉపకార వేతనాలను బ్రిటన్ ఏర్పాటు చేసినది ఈ సౌకర్యం లో 1960 లో కామన్ వెల్త్ దేశాల నుంచి 168 మంది విద్యార్థులు బ్రిటిష్ విశ్వవిద్యాలయాలలో విద్యాభ్యాసానికి వెళ్ళారు కిందటి సంవత్సరం మరో 225 మంది విద్యార్థులు వెళ్ళారు వారిలో 40 మంది భారతీయులు.

సమితి విద్యావైజ్ఞానిక సంఘం సంకల్పించిన పథకం ప్రాథమిక విద్యా సౌకర్యాలకు సంబంధించినవి పైన పేర్కొనిన వివరాలు ఉన్నతా విద్యా శిక్షణకు సంబంధించినది. ఈ రెండు దశలకూ మధ్యదశలో శిక్షణ సౌకర్యాలు చాలా అవసరం. ఉపాధ్యాయులను సప్లయ్ చేయడం ప్రధాన సమస్య

ఇదివరకటి నుంచి కామన్ వెల్త్‌లో సభ్యత్వం గల దేశాలలోనే అధికశిండటి జనవరినాటికి-కొత్తగా 800 స్థానాలు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ఏర్పాటైనవని జనవరిలో ఢిల్లీలో జరిగిన కామన్ వెల్త్ రెండవ విద్యాసమావేశంలో తెలియజేశారు.

విదేశాలకు ఉపాధ్యాయుల సప్లయ్

త్వరితత్వరగా చాలినంతమంది ఉపాధ్యాయులను తయారుచేయడం సాధ్యం కాదు. వృత్తిలో భాగంగా బ్రిటిష్ ఉపాధ్యాయులు విదేశాలలో కొంత కాలం పని చేసేట్టు ప్రోత్సహించే ఉద్యమం ఒకటి బ్రిటన్‌లో ఇటీవల ప్రారంభమైనది. ప్రస్తుతం కామన్ వెల్త్ లోని వివిధ దేశాలలో పనిచేయడానికి సాటుకు 600 మంది బ్రిటిష్ ఉపాధ్యాయులు వెళుతున్నారు. ఇటీవల చేసిన కొత్త ఏర్పాట్లకు 1964 నాటికి ఈ కార్యక్రమం పద్దున పా 15,00,000ల వరకూ బ్రిటన్ వెచ్చించనున్నది.

వర్ధమాన దేశాలలో మరొక సమస్య భాషకూ, పాఠశాల పుస్తకాలకూ సంబంధించినది. ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి, సాంకేతిక విద్యకూ వాడిజ్య, రాజకార్యాలకూ ఇంగ్లీష్ భాష అవసరము. కామన్ వెల్త్ దేశాలన్నింటిలోనూ ఇంగ్లీష్‌ను రెండవ భాషగా రూపొందించడానికి వీలుగా, ఇంగ్లీష్ భాషాబోధన పద్ధతులు నేర్పేందుకు 80 మంది ప్రవీణులతో లండన్ లో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసినదిగా బ్రిటన్‌ను కోరినదిఢిల్లీసమావేశములో.ఆపర్పాటు జరుగుతున్నది.

ఖరీదైన ఇంగ్లీష్ పుస్తకాల ప్రతులను తక్కువ ఖరీదుకు ధర్మమాన దేశాలకుసప్లయిచేసేపథకంకూడాని బ్రిటన్ ఇటీవల ప్రారంభించినది

బ్రిటన్ లోని ద్వ్యాభ్యాసం చేస్తున్న కామన్ వెల్త్ కామన్ వెల్త్ దేశాల విద్యార్థులకు పరోక్షంగా సాలుకు పా 60,00,000లు సహాయంగా అందించుతున్నది. ఇప్పుడు 5,000ల మంది విదేశీవిద్యార్థులకు ప్రవేటు గృహాలలో నివాస సౌకర్యాలను ఏర్పాటు చేయటానికి సా. 30,00,000ల ఖర్చుతో ఒక కార్యక్రమాన్ని బ్రిటన్ ప్రభుత్వం ప్రారంభించినది.

నిరాశాలవంటి వాటిద్వారా కామన్ వెల్త్ దేశాలలోని కళాశాలలకూ, విశ్వవిద్యాలయాలకూ సహాయపడుతున్నది బ్రిటన్.

విద్యాసౌకర్యాల విషయంలో జాతి విపక్షతల వంటి వాటిని పాటించరాదని సమితి విద్యావైజ్ఞానిక సంఘం రూపొందించిన సంప్రదాయాన్ని ధృవపరిచినది బ్రిటిష్ ప్రభుత్వం అంటే ఏలాంటి జాతి వారనే తెపాన లేదా ఫిలాసాఫీ సంగం వారనే కారణాన లేదా [illegible] రాజకీయాభిప్రాయాలు కలిగి [illegible] నేపాన కొంతమందికి [illegible] లను నిరాకరించరాదు అ[illegible] విశేషమైన లక్ష్యాలతో అమలు [illegible] న్నారు కామన్ వెల్త్ విద్యాపథకాలను.

దర్జాలూ, దబాయింపులూ

(కిళ్యాప)

ఇటీవల ఏ వ్యక్తినీ చూచినా చిన్న వానినుండి పెద్దవాడిదాకా కొన్ని దర్జాలూ, దబాయింపులూ చూపెడుతూ ఉంటాడు జీవితపు నిలువలన్నీ ఈ రెంటి మీదనే ఆధారపడి ఉన్నట్లు నటిస్తాడు; మరోవైపు ఇతరుల ప్రవర్తనలోని వీటినే లోపాలుగా వేలెత్తి చూపటమేగాక వీలుచిక్కినప్పుడల్లా నిరుత్సాహపరిస్తూనే ఉంటాడు కూడా.

ఒక ప్రభుత్వ కార్యాలయంలోకి వెళ్ళామనుకోండి. ఏదో సెక్షన్ గుమాస్తా దగ్గరకుపోయి మాకుకావలసిన సమాచారం అడగడమో లేకమీకు సంబంధించిన వ్యవహారంలో ఏమైందీ తెలుసుకోవాలని అడిగితే మీరడిగిన వాళ్లకి సమాధానం చెప్పడం తప్పించి ఉన్నవీ లేనివీ పైకెళ్ళు ముందరేసుకొని కనీసం పనిచేస్తున్నట్లు నటించడ అతని దర్జా నసుగుతూ మీరు మాట్లాడారా అతని దబాయింపునకు గురి కాక తప్పదు. పోతే మీరు ఏపెద్దమనిషితో సంబంధించిన వారులేక మీరే "పెద్దమనిషి" అని ఖ్యాతి చెందినవారో ఐతే మట్టుకు మీరే ముందుగా దబాయించే స్వరంలో పలకరిస్తేసరి; వెంటనే మీపనిశాస్త ఐతీరుతుంది. పెద్దమనిషి కూడా కాకపోతే మీరు పూర్తిగా పెద్దమనిషిగా దబాయించడం చేతనైతే చాలు లేదా పెద్దమనుష్యులనుకోబడేలా ఏబుస్‌కోటూ ప్యాంటో లేక ఇస్త్రీ మడత విరుగని ఖాదీలాల్చీ దోవతిలోనే ఉన్నారనుకోండి, అప్పుడు మీరుఏనాకాకున్నా పెద్దమనిషిగానే అతని దృష్టిలో చెల్లిపోతారు

పెద్ద గుమాస్తా లేక ఆఫీసు సూపర్నెంటు దర్జా ఇంకోరకం. మాటల్లో తేనెలు కారుస్తూనే "స్నేహం" (అంటే తడి) తగిలేవరకూ మీపని నానుమూనే ఉంటుంది. 'అది' కాస్తా అంటిందో నిముషాల్లో పని జరుగుతుంది

వకీలు. డాక్టరో ఐనవాడి దగ్గరకు వెళితే అతడు మాట్లాడించకముందు వెళ్ళినవాడు ప్రారంభించుట అతని దర్జాకు లోబడి కాపిస్తాడు. కాని మీరు పెద్దమనిషి తరహాను చక్కగా ప్రదర్శించగలిగారా అప్పుడు మీ ప్రభావం దర్జా అతనిమీద పనిచేస్తాయి.

ఒక లఫీసర్ వద్దకిపోతే ఆఫీసులో ఐతే నమస్కరించి నిలువదోవడమూ, అతని దబాయింపులకు నొచ్చుకోక చిత్రాన్ని కాపాడుకోవడమూ జరిగిందా అప్పుడా అధికారి దర్జా మీకడ్డం రాదు.

ఈ దర్జాలూ, దర్పాలు ఇటీవల రాజకీయ కార్యకర్తల్లో మరీ ఎక్కువగా కన్పిస్తాయి. కాంగ్రెసులో, ఆది అధికారపార్టీ కాబట్టి, ఈ దర్జా (ఎలెక్షన్ కాలంలో తప్ప) పెద్ద నాయకులకంటే చిన్న చిన్న కార్యకర్తలకే ఎక్కువ, ఏ ప్రజా సమస్యనో అతని ద్వారా తీర్చుకోవలెనంటే, అతనికి మీనుండి కలిగిన, కలుగనున్న ప్రయోజనాన్నిబట్టి మీ దర్జా లేక అతని దర్పం కన్పడతాయి. సామాన్య పౌరులూ మీరు, అయితే చందా వేసుకోగాని మరేవిధంగానైనా నానాని కర్చులకుగాను కొంత ముట్టజెప్పాలి లేకుంటే దబాయింపు ప్రారంభం; పనికానేరదు. ఆ ఫోటో నాయకుడు లేక క్రి. శే. సభ్యుడు ఏ.ఎం.ఎల్.ఏ. కో బంధువో లేక గ్రూపువాడో ఐనాడా మీకతని దర్శనం మామూలుగా దొరకదు.

ఆయనేసమితిఅధ్యక్షుడో అయినాడా ఇంకేముంది? మీ చీటీని లేక ముఖాన్ని చూచి ముఖం చిట్లించుకోవడంతో తనకెంతో పనిఉన్నట్లు నటించుట జరుగుతుంది అంతదాకా స్నేహితులతోఆఫీసు ఫోన్‌కింద కాఫీలు త్రాగుతూగప్పాలు నఅకుతూ ఉన్న వాడు మిమ్మల్ని చూడ్డంతోనే చిరాకు చూపడం అతని దర్జా.

ఆఫీసు జీపులో పర్యటన పేర గ్రామాల్లోని రైతులను ఉపన్యాసాల పేరుతో దబాయిస్తూ, తామే సర్వ విజ్ఞానానికి మూర్తులన్నట్లు, ప్రపంచమంతా తమ నాయకత్వం లేకుంటే ఏనాడో మగ్గి పోయేదని వర్ణికటించుకోవడం అతని దర్జా, సబ్సిడీలు, ఋణాలు, రోడ్లు, పాఠశాల భవనాలు, నీటి వనరులు, "దాయాలు" అన్నీ అతని చేతిలోనే ఉండెనాయె. మరి ఇవన్నీ పంచుతూ ఉన్నవ్యక్తి దర్జాకు లోకేమిటి? వందల కొలదీ ఉపాధ్యాయులూ వారి జీవిత భర్త్యాలు, ఉద్యోగ నియామకాలూ, సెలవులూ, వర్గిమోషన్లు ఎందరి ఆశలకు, ఆకాంక్షలకు వీరిని కేంద్రంగా చేసికొంటున్నాయో మనం చూస్తూనే ఉన్నాం. ఈయన సమితి 'రాజ్యం' లో ఫోటా "గణపతి" సమితి ప్రాంతంలోని ప్రతి గ్రామ పంచాయతీ ప్రెసిడెంటూ ఒక్కో "వ్రజావతి" ఐతే జిల్లాస్థాయిలో మాత్రం పరిషత్తు చెయిర్మన్ గారి దర్జా జిల్లా కలెక్టర్ల దర్జకేమాత్రమూ తీసిపోదు. అన్ని సమితుల అధ్యక్షులపైనా "గణగణపతి" "గణపతు" ల గణానికి అధిపతి అంటే "గాణాపతి" లేక "గణాధారి" లాగా ఉంటారు. జిల్లాలోని సర్వ వ్యవహారాలూ వీరి "కనుగీట్ల"కు లోనై ఉంటాయి. వీరి దర్శనానికి సామాన్య పౌరుడు "తపస్సు" చేయాల్సి ఉంటుంది. అప్పుడప్పుడూ వ్యక్తే చేర్మన్ పిఏతో బాటు ఏ. యం. పి. యో లేక జిల్లా కాంగ్రెసు పెద్దో అయిఖాడా. ఆతనితో "కూడదూ"నికి అతని భార్యకే సమయం చిక్కడంటే ఇతరులను సామాన్యమా? రాత్రిం బవళ్ళూ ఇతరుల యిండ్లలోనే. పరస్త్రీనాశాల్లోనే గడపే చేర్మన్‌లకు కొదువలేదు. ఇది అధికార వికేంద్రీకరణలోని రద్దవం.

పాప్యులర్ మంత్రులకు దర్జా, దర్పం ఉండుట సరేసరి వారికి "స్థానం" దొరకుట లోని "కిలకం" వారికెప్పుడూ మబ్బుపనకు రాదు. వారిలోకమొక "స్వప్నలోకం". డవాలీ సేవకులతో, పోలీసు పహరాలతో, పి. ఏ. ల పిలుపులతో, సెక్రటరీల చంక్రమణంతో, అధ్యక్ష భ్యాగతుల యాదరింపులతో, గ్రూపు వ్యక్తుల కూడికలతో. నియోజక వర్గంలో ఎవరెవరి కేయే "వాగ్దానాలు" జరిగినవో ఆయావ్యక్తుల నిద్రతో ఒక్క నిమిషం కూడా నిద్ర పోయేందుకు తీరదు మఱి వీరికి "స్వప్నాలెక్కడ" అని అడగకండి. తన అత్యం సిద్ధిం చిందనే మధురానుభూతితో పాటు తాను గద్దెదిగకుండా వీలైనంత కాలం ఉండగలిగే భవిష్యత్పథకాల రచన చేసికొనే "పగటి కలలు", నిద్ర పట్టినా పట్టకున్నా తప్పవు. పర్ కండిషను మేడలో ఉన్నా అంపశయ్యల పైన ఉన్నాసే భావించే వారు కొందలు. ఆర్థిక కల్పవృక్షాలు తొటచే ఆ "కల్పవృక్షాలు" నిండా వంకూ పరవా లేదను కొనే వారు కొందలు

వీరి దర్జాకంటే వీరి వెంబడి ఎల్లప్పుడూ అంటి పెట్టుకొని ఉండే "అధికార పి. ఏ." ల దర్జా, దర్పమూ, దబాయింపులూ ఘాటైనవి దేవుని గుళ్లోకి పోయేందుకు పూజారికి "పూజ" జరగాల్సి ఉన్నట్లు మంత్రుల చుట్టూ తిరిగే "ఉపగ్రహాల" కు మాత్రం విపరీత మైన దర్జా. వీరి "అనుగ్రహం" దొరికిందా, మీరొప్పై విరిగి నేతిలో పడ్డట్టే. వారికి "సంతృప్తి" కలగకపోయిందా మీ గాలిమేడలు పేళమేడలే.

కలెక్టరు కంటే కలెక్టరు బంట్రోతులనే కింది అధికార్లు ఎక్కువగా "జీహా" అన్నట్లు మంత్రుల "ఉపగ్రహా"లకు ఆగ్రహం కలిగించారా పాపం పాపమే

అధికారంలో లేని పార్టీ నాయకుల కార్యకర్తల దర్జా రూపంవేరు. ఒక్కచిటికెలో ప్రభుత్వాన్ని కూల దోస్తామని దబాయించడంలో, ఏపనో చేయించడంలో లేక ప్రజావ్యవహారాలు భారం అంతా తమపైనే ఉన్నట్లు ప్రకటించుకోవడం వీరి దర్జా కొందరు అధికార్లు అనధికార్లు వీరి దర్పానికి కూడా దాసోహం మనక తప్పడం లేదు. పాపం. "-ప్రథమంవందే" అన్నారుకదా అంటారు వారు.

వీరుగాక ప్రవంచానికే అర్థాంగు, లైన మహిళల దర్జాను గూర్చి వ్రాయకుంటే నా దర్జాకు లోపంకాదూ?

చదువు వచ్చిన వారైనా కేరాని జాతి దబాయించటం, సామాజిక, ఆర్థిక రాజకీయ, సాంఘిక సంప్రదాయాలూ ఆచారాలు తమకే తెలియవని వెనకటి వారిని ఈసడించడం, రోజుకో ప్యాషన్ కరచవలో, వేషభూషల్లో కవవఱుతనం వారి ఆనవంశిక దర్పం. పజ్జనుమూ మితభాషివిన భర్తను దబాయించడం ఆహారాత్సులు వేపుకోకపోవడం వీరికి దర్జా.

"ఉత్తమార్థాలు" పెట్టర్ హోస్ట్ అయిన సందువల్లనేమో, వీరిద్వారా త్యజించిన కాలాలయంలోనో, అధికారి వద్దనో, నాయకుని వద్దనో, తమతమ పనులు చేయించుకోవడం తతిమ్మా "అర్థా"లకు దర్జాకూడ ఈ రోజుల్లో ఐపోయింది.

ఇంతకూ దర్జా పెరిగిన కొద్దీ దబాయింపులూ పెరుగుచుండుట ప్రవంచ నైజమేఅని అనిపిస్తున్నందుననా యీ దబాయింపు దర్జాగా అపేస్తున్నా సెలవు.

విదేశ పోటీవల్ల లండన్ సంస్థలోకుట్టుమిషన్ల ఉత్పత్తి తగ్గుదల

దాదాపు పా 5,000,000 వ్యయంతో గ్లాస్గో సమీపంగా ఉంటే క్లైడ్ యిడ్ ప్యాంకువద్దగల కళ్ళాగారంలో జరుగనున్న ఒక ఆధునికీకరణ కార్యక్రమంగూర్చి సింగర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ వెల్లడిచేసింది. ప్రస్తుతం యీ కంపెనీ తయారుచేస్తున్న 10 రకాల మిషన్లను తగ్గించి కేవలం మూడు రకాలే ఉత్పత్తి చెయ్యదలచింది. దీనికి కారణం విదేశాలు యీ కంపెనీతో పోటీపడడం అందులోనూ జపాన్ దీనితో పోటీపడడం.

(పఫెస్)



ఖివా (సోవియట్ ఉజ్బెకిస్తాన్) లోని చారిత్రాత్మక కట్టడాలలో కెల్లా అత్యున్నతమైన బహుకొద్ది వాటిలో మహమ్మద్ అమీన్ హాన మద్రాసా ఒకటి. మద్రాసా, కాల్టామైనర్లను 19 శతాబ్దమధ్యంలో నిర్మించారు గోపుర నిర్మాణం పూర్తికానందున కాల్టామైనారు అని దీనికి పేరువచ్చింది.

సౌరశక్తితో ఎడారులకు నీరు

మధ్యాసియాలోని ఎడారి ప్రాంతానికి, మలమాడ్చే సూర్య కిరణాలలోని శక్తితోఆ తృషదుర్భూమికి నీరు కట్టబడుతుందంటే-జుతవవు అంచుల ఖీకరణం కనుపిస్తుండే ఆ ఎడారి దృశ్యం - సుందరోద్యానంలా ఎంత చక్కగా మారిపోతుంది?

ఇదొక పెద్ద నారింజ. నిమ్మ మొదలైన సిట్రస్ పండ్లను పండించే బయానిస్సు గా మారిపోతుంది. ఎటూ చూచినా పచ్చని చెట్లతో. తోటలతో కమ్మగా. కంటికి ఇంపుగా కనుపించే నీటి వనరులతో కోలిల్లుతుంది. మానవుడు శ్రమతో ఈ ఎడారి, ఒక అరామవాటిక కాబోతున్నది, ఎడారి పొడుగునా అర్ధ ఉష్ణవాహకపుగుట్టలు నేమీ కండక్టర్లు ఒక పెద్దరోడ్డు మా దిరి వెయ్యబడతాయి. ఈ గుట్టలన్నీ కలసి

రచన:

వై. బెల్కిన్

ఒక పెద్ద "థర్మోపైల్" అవుతుంది. అంటే ఉష్ణశక్తినిధి అవుతుందన్నమాట ఫౌక విద్యుత్తు దీనినుండి అపారంగా సృష్టి అవుతుంది అప్పుడు ఆ శక్తితో ఎడారిలో మాతులు త్రవ్వబడుతాయి. ఆ మాతులలోని నీరు పంపులద్వారా పైకి తీసుక రాబడుతుంది. ఉష్ణశక్తి నిధులు సూర్యరశ్మికి చూర్ణమవుతుంటాయి.

ఈ సంవత్సరం- సోవియట్ దేశపు దక్షిణా దినపున్న క్రిజిజనోవస్కీ విద్యుత్ విద్యాసంస్థ. నేమీ కండక్టర్ల ద్వారా నీటిని పైకి తెప్పించే ప్రక్రియలను ప్రయోగించి, పరిశీలనలను కొనసాగిస్తుంది

సౌరశక్తి - ఒక అల్యూమినియం పాత్రవంటి రిఫ్లెక్టర్ ద్వారా ఒక చోట కేంద్రీకృతం చెయ్యబడుతుంది. థర్మోపైల్ యొక్క నేమీ కండక్టర్లకు ఆ సౌరశాంతి పరోవర్తిత్వం చెయ్యబడుతుంది ఆ సూర్యకిరణాలలో నుంచి ఉద్భూతమయ్యే విద్యుచ్ఛక్తితో ఎడారి నూతులలోని నీరు పైకి చిమ్మబడుతుంది. అటువంటి ఒక పంపు రోజుకు 10 క్యూబిక్ మీటర్ల నీటిని పైకి చిమ్ముతుంది.

మరి రాత్రివేళల ఏ అప్పుడు సూర్యుడు వెలుగు ఉండదు కదా, మరి విద్యుత్తు ఎక్కడనుంచి వస్తుంది?

దీనికి స్టోరేజి బ్యాటరీలు ఉప